POST-WAR FOOTWEAR BY A FAMOUS MAKER



వెల్టెడ్ డర్బీ
పాదరక్షలు

నలుపు రంగువి రు. 19/4.
గోధుమ రంగువి రు. 19/12.

ఆదినుంచీ కూడా, పురోగమనానికి పాదరక్ష, అత్యవసరమైయున్నది. భారతదేశపు రాజ్యాంగవేత్తలకూ, సాంకేతిక శాస్త్ర నిపుణులకూ, సుఖకరమైన నమ్మకమగు పాదరక్షలు యీనాడు మరీ అవసరమైనవి. ఇదివరకు విదేశపు వెల్టెడ్ పాదరక్షగాని, తొడుగని వారంతా నేడు, కొత్త ఫ్లెక్సు యూనివర్సిటీ, గ్రాడ్యుయేట్ రకములు తృప్తికరముగా నున్నవని తెలుసుకున్నారు. అసలైన ఫ్లెక్సు పాదరక్షలన్నిటి మీదను పేరు, ఖరీదును చూచి కొనుడు. వీటిని నేకరించుట కష్టమైనచో, మీ సమీపమున గల ఫ్లెక్సు ఏజంట్లపేరు తెలిసికొనుటకు మాన్యుఫాక్చరర్లకు వ్రాయుడు.

THE FLEX DURABLE FOOTWEAR FOR INDIA

చీఫ్ ఫ్లెక్సు ఏజెంట్లు:
ది భల్లా మా కంపెనీ,
మెస్టన్ రోడ్, కాన్పూరు.

ఎఫ్. డబ్ల్యు. టి. ట్రావెల్ గుడ్సు తయారింపు
ది నార్తు వెస్టు టానరీ కంపెనీ, కాన్పూరు.

ఈ ఇద్దరు బడ్డలకును దాని
శ్రేష్ఠమైన గుణము తెలియును

ఉడ్‌వర్డ్స్
గ్రైప్‌వాటర్ బడ్డలను
రక్షించుచున్నది

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

"పాములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్. కాబట్టి తమబిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గుర్తించవలెను.

I-WW109-117 TEL W: WOODWARD LTD. LONDON, ENGLAND.

కుష్ఠు బొల్లి

వగైరా మేహవ్రణములు, పెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాన్సరుకు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, జి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిలా.

ఈశ్వర్స్
దక్షపురుషలేహ్యం
ఆంధ్రదేశమంతటా ప్రసిద్ధికెక్కినది. అన్నిచోట్లదొరుకును.
ఈశ్వర ఫార్మసీ - రాజమండ్రి

కాశ్మీర కథ-1

కుంకుమపూ - మొగ్గలు

"రాయ్యా పొంగుడా, రా. ఈ చినారి చెట్టుకిందల కొత్త సేదదీర్చుకు పోదు గాని...ఇదిగో, కుణంలో నీకు దాహము తెచ్చిస్తాను...ఆ ఊదా కారు నీదిగా దూకొనా...చక్రంలోగాలిపోయిందా... ఫరవాలేదయ్యా చీకటిపడేలోపల శ్రీనగరం చేరుతావు...ఇక్కడనుంచి 20 మైళ్ల దూరం...వద్దు నాయనా వద్దు, నుక్కెడు దాహం ఇచ్చివందుకు డబ్బుచ్చుకొంటానా! దేవుడిదయవల్ల, ఇక్కడినాళ్లం ఇంకా గాతీనీళ్లు అమ్మకోనే జీతికి రాలేదు. అయినా! నేను నీళ్ల డబ్బు ఏం చేసుకొంటాను... దమ్మడికానీ, అణాకానీ, రూపాయి అయినా సరే! ఈ ప్రపంచంలో నేను నాపాళ్లని పిల్చుకొనేవాళ్లు లేరుగదా... ఏకాకి! జానా. ఏకాకినే, కొడుకులేడు కూతురులేదు. మగడులేడు,... జైల్దార్-పొలంలో పనిచేస్తాను, ఏటికాడి నుంచి నీళ్లుతెస్తాను. వద్దూ అనీ దంచుతాను. ఆదేవుడే, ఎల్లగో, తింటానికి పిడికెడు బిచ్చమిస్తాడు. అరవైదాటి ఐదేళ్లు అయాయి-ఈ ముసిలిదానికి ఏదికావాలి... కాటికికాలుసాచినముసిలిదాన్ని...ఇవాళ చస్తే రేపు తలచేవాళ్లెవళ్లూ! అయితే ఈ సొదతో నిన్ను విసిగిస్తున్నానేమిటా! ఈ ముసల్ది రపరప రపవాగుతుందనుకుంటున్నావు కాదూ! జానా... ఏమిటంటావు నాయనా! ఈపొలంలోని గసగసాల పువ్వులా అనీ! అబ్బే కావు కుంకుమపూ మొగ్గలే! నిజమే! కుంకుమపూ మొగ్గ కుసుంభారంగులో పచ్చని కేసరాలు కలిగే ఉంటుంది. రోడ్డుమీద అటు కొత్త పైకిపోయావంటే అక్కడి కుంకుమపూవు పొలాలన్నీ నువ్వు చెప్పినట్టు పచ్చగానే ఉంటాయి...కానీ ఈఏడు ఈ పొలంలో మొగ్గలన్నీ ఎఱ్ఱబడ్డాయి...ఎందుకల్లా అయాయీ? భగవంతుడి మహాత్మ్యం, నాయనా! కానిపట్టణాలలో బతికే ఇప్పటి మాకాలపు కుర్రాళ్ళెవళ్ళూ భగవంతుడన్నా, మహాత్మ్యం అన్నా నమ్మరాయెను. మేము ఇహ నమ్ముతాం కాబట్టి, పాపం ఈ కాశ్మీర వాళ్ళంతా బుద్ధూలూ, పిచ్చి నమ్మకాలున్నవాళ్లూ అనుకొంటారు.

"ఈ పువ్వులకథ నీ కెందుకు. కాసేపటిలోనే కారు బాగు అవగానే నువ్వు వెళ్లిపోతావు. కథ మధ్యలో అట్టే ఆగిపోతుంది. ఈ రోడ్డున నిత్యం కార్లు పోతూనే ఉంటయి...ఒకా శాడు, పదికార్లు, ఇరవై కార్లు, వందకార్లు...అదే పోత...మధ్యలో ఒక నిముషం ఆగినా మళ్ళీ దుమ్ము లేగగొట్టు కుంటూ వెళ్లిపోతాయి. ఈ కుంకుమపువ్వు మొక్కలు మాత్రం పువ్వులు కోసుకు ఏరుకు పోయేదాకా ఈ పొలంలో ఇల్లాగే ఉంటాయి.

నెత్తుకు చుక్కల్లాంటి ఈ మొగ్గలను ఎండబెట్టి, నేల నాలుగు చెరగులకూ పంపిస్తారు. ఏవీతీ పట్టణాలలో, ఏవిందు భోజనాలలో, ఈ కుసుంభాపోపుతో గుబాళించే వంటకాలను వడ్డిస్తారో, ఎవళ్ళకి తెలియదుకదా!—అక్కడా నీలాగే చాలామంది, "ఈ కుంకుమపువ్వు నెత్తురులాగా ఎఱ్ఱగాఉండేదేమని" అడిగేవాళ్లుంటారు. కాని ఎవళ్లు చెప్పగలుగుతారు వాళ్లకి. ఎవళ్లకీ తెలియదాయెను. నాకు తప్ప నే పిచ్చదాన్ననుకుంటున్నావుకదూ ఈ పిచ్చదేదో, చత్తవాగుతూందనుకొంటున్నావు కదూ ... ఇంకా ఈ కుసుంభాపూ లెందుకు ఎఱ్ఱబడ్డాయో ఆ కథ కావాలా!...లేక కారు బాగుఅయేదాకా కాసేపూ ముసల్దాని ధోరణి వినదలచుకొన్నావా!... ఏదైతే ఏంలే? ఇదిగో కథచెప్తున్నాను... వినదలచుకొంటే విను.

ఈ చేనిలో కుంకుమపూ, లెఱ్ఱమొగ్గ లెయ్యటం ఈ ఏడే...అంతకుముందు కుసుంభారంగు పూలే, పచ్చటి పుప్పొడితో, తక్కినచేలల్లో లాగే ఉండేవి...ఈ లోయంతటా అవే చేలు. సిగ్గుపడుతూన్న పెళ్ళికూతురు పచ్చని శాలువా పైకప్పుకొన్నట్లుగా ఉండేది. లోయఅంతా స్వర్గపరిమళం క్రుమ్మరించుకొన్నట్లుండేది. కార్లు రోడ్డు మీద పోయినప్పుడు లేగిన దుమ్ముకూడా ఈ పరిమళశోభే పట్టేది. భూమ్యాకాశాల మధ్యసర్వయూ ఈ కుసుంభరాగంలో తడిపి ముంచెత్తినట్టుండేది...

"చాలాచాలా రోజులక్రిందట, ఇల్లాగే ఇంకో బాటసారే, ఈ కుసుంభాచేలను చూడటానికి ఇక్కడ ఆగినిలిచాడు. పైకి ఉక్త అమాయకుడులాగే కనిపించాడు. చేనిమధ్యకుపోయి, నిల్చుని పూలవాసనను ఆదోమాదిరిగా ముక్కుతో పీల్చటం మొదలు పెట్టాడు. అతను పువ్వులువాసన చూస్తున్నట్టులేదు. ఆ పరిమళాన్ని తాగుతున్నట్టనిపించింది. ఉండి ఉండి,"చాలా వింతగానే ఉంటే, నాకెందుకు రావటం లేదు?" అన్నాడు?

కాశ్మీరు కథ కూడ రష్యా వాళ్ళకు చెల్లింపబేదని అమెరికా వారనుచున్నారు. ముఖ్యముగా తూర్పు ఐరోపా ప్రజలస్వాతంత్ర్యము విషయమునను, ప్రధాన స్వాతంత్ర్యముల విషయమునను గావింపబడిన వాగ్దానములింకను చెల్లింపబడలేదని అమెరికా వారనుచున్నారు.

పులుగానుండిన దేశముల ఆక్రితబోటి కోలుకొనుటకుగాను తోడ్పడెదమని యాల్టాలో వాగ్దానముచేసి, ఆ వాగ్దానమును రష్యా చెల్లింపకపోయెనని ఈ లేఖలో అమెరికా ఆరోపణగావించెను. పోట్సుడాం ఒడంబడిక రష్యా అమెరికాలకు సుహృద్భావ బంధమని స్టాలిన్ ప్రకటించినప్పటికి పోట్సుడాంలో గావింపబడిన వాగ్దానము లనే

"ఏమిటి మాట్లాడుతున్నావయ్యా! ఏమిటి రావటంలేద"ని నేనడిగితే, "నా కెందుకు నవ్వురాటంలేదా, అని. వింతగానే ఉందే! పుస్తకాలలో స్పష్టంగా రాసి ఉంది. కుసుంభాచేలలోకి పైత్తే వెంటనే తప్పకుండానవ్వువస్తుంది." అంటూజవాబు చెప్పాడు. ఆ విషయమే కలతపెట్టూన్నట్టుగా అతను ముఖం దీర్ఘంగా పెట్టుకొంటం చూసేటప్పటికి నాకు చిరునవ్వు వచ్చింది. అదే సమయానికి, విధిప్రేరణం వల్ల జాఫ్రాణీ, ఎండు చితుకులు, గంపలో కెత్తుకొని ఆ దోవనే వచ్చింది. ఈ సంగతి నేను చెప్పేటప్పటికి పకపకా నవ్వటం మొదలు పెట్టింది. ఆమె నవ్వటంతో ముందర కొంత తెల్లబోయి కోపం తెచ్చుకొన్నాడు.

[కె. ఎ. అబ్బాస్]

కాని జాఫ్రాణి చెప్పిగా అదే నవ్వు నవ్వుతూంటే. బిగబట్టుకొన్న అతని పెదవులు కొద్దిగా విప్పారి, చిరునవ్వుతో మొదలుపెట్టి, మరుక్షణం అతనుకూడా నవ్వటం మొదలుపెట్టాడు. అర్థం పర్థం లేకుండా అల్లా నవ్వుతూన్న ఆయిద్దరినీ చూసేటప్పటికి నేనూ నవ్వాపుకోలేక పోయాను. తర్వాత ఆకాతమనిషి అంతా తెలిసినవాడిలాగ గర్వంతో "చూశారా, నిజమేనా, పుస్తకంలో చెప్పినమాట.—ఈచేలో ఉన్నది మనముగ్గురమే కద! ముగ్గురం నవ్వుతున్నామా లేదా" అన్నాడు.

చూశావు నాయనా! ఎక్కడ మొదలెట్టి ఎక్కడకు వెళ్లానో నా యీడుకు మతిభ్రమణ వస్తుంది. ఔను అదే కారణం. ఏదోమొదలెట్టాను. మరచిపోయి మతిఇంకోచోటికి, పోతూఉంటుంది.

సరేలే నే చెప్పినట్టు జాఫ్రాణీ-ఏమిటీ ఏమన్నావు జాఫ్రాణి ఎవరనా!-నాకూతురనిఇంతకుముందు చెప్పాకదూ...చెప్పలా మతిమాలినదాన్ని మర్చిపోయా గాబోలును...ఎంత మురుపు ఏర్పడిందో కనబడుతోందా నాయనా! ఎల్లా అయితేఏంలే... అసలు దానిపేరు "నూరాన్" ఊళ్లో అంతా జాఫ్రాణీ అనే పిలిచే వాళ్లు. చిన్నప్పటినుంచి దాని ఒంటిరంగు పచ్చగా పాలిపోయిఉండేది, కుంకుమపువ్వులాగా..కొక్కిరాయి మేళంపిల్ల పిల్ల కాయలతో అస్తమానం గంతులేస్తూ తిరిగేది. వాళ్ళంతా "జాఫ్రాణీ" అని పిలిచి దాన్ని ఉడికించేవారు. ఉడుకుకొన్నకొద్దీ "జాఫ్రాణీ" "జాఫ్రాణీ" అంటూ గొంతు బద్దలుకొట్టుకొని కేకలువేసేవాళ్లు...పిల్లాళ్ళు పిశాచాలకు పెదబాబులని తెలుసుగా...

చెప్పాకదూ..జాఫ్రాణీకి కాస్త ఈడు వచ్చేటప్పటికి, ఊళ్ళో కుర్రాళ్ళంతా, జాఫ్రాణీ అంత అందమైనపిల్ల చుట్టు పక్కలలేదనీ, దానికన్ను కలువపూలనీ, నడుం కుసుంభామిసమనీ,...దిబ్బఅనీ,దిలానమనీ, మెడలు పెట్టారు. నా కేమో, ఆ పిల్లలో ఏం అంత అందం కనబడేదికాదు. అసలు ముఖ్యంగా పిల్ల చాలా సన్నగా, ఏటిఒడ్డున దెల్లు కొడలా ఉండేది. ఇంతసన్నది పిల్లల నెల్లా కంటుందా అని నా కాశ్చర్యంగా ఉండేది. పైపెచ్చు దానికి ఓరూలా మంచి మర్యాదగాని, పెద్దా చిన్నా భయంగాని ఏ కోశానా ఉండేదిగావు. ఎప్పుడూ ఏకో ఒక చిలిపి పనికి తయారు. నేనైతే ఊర్కోనేదాన్ని కాదు...కాని దాని జాన్నా ఇద్దరన్నగార్లూ...ముగ్గురు మొగపిల్లలలో ఒక్కడ ఆడకూతురు కదా. అని నానాగారాబాలు చేసేవాళ్లు

ఇల్లాంటి పిల్లను ఎక్కడు పెళ్ళిచేసుకొంటారా అని ఊహించుకొనేదాన్ని కాని, ఊళ్ళో పెళ్ళి ఈడుకొచ్చిన పెళ్ళికొడుకులు దాన్ని అభించనివాడులేడుకదా ...నాయనా, మీ చిన్నకారంతా వింత రుచులు బాబూ, మీకే దుష్టం అవుతుందో ఎవళ్ళం చెప్పలేంగదా!

అల్లా అన్నివైపులనుంచీ పెళ్ళి సంబంధాలు రావటం మొదలుపెట్టాయి. చివరికి జైల్దార్ కూడా, పట్టణంలో చదువుతూన్న తన అబ్బాయికి జాఫ్రాణీ నియ్యాల్సిందని కబురుచేశాడా చెప్పు బాబూ, పెదబిడ్డ ఇంతకన్నా మంచి సంబంధం వస్తుందా. నామటుకు నేను, జాఫ్రాణీ అదృష్టం చల్లనిచూపు చూస్తోందనే అనుకొన్నాను. కాని దైవం ఇతరత్రా రాసిపెట్టిఉంచాడు.

ఆ సీతాకాలంలో, లోయలో, న్యూమోనియా వ్యాధి ప్రబలంగా వ్యాపించింది. జాఫ్రాణీ తండ్రి ఆ జబ్బుతో పరమపదించాడు. భగవాన్ స్వర్గంలో ఆయనకు స్థానం యియ్యి...ఎల్లా వ్రాసిపెట్టిఉంటే అల్లా జరుగుతుందికదా. విధి తప్పించటానికి ఎవరి తరం:

అల్లా ఆయన ఇంతా శాంతంగా కన్నుమూశాడో లేదో, ఎక్కడలేని కష్టాలూ మా కొంపని వచ్చి చుట్టుకొన్నాయి. మహాజనుడి అప్పు తీర్చటానికి భూమి వేలందేవేశారు. అప్పటికీ గుండె చిక్కబట్టుకొనే ఉన్నాను. నా ముగ్గురు కొడుకులూ నాకుండనే ఉండిరి నిజానికి వాళ్లే నా ఆస్తి, పాస్తి, నా భాగ్యం, సర్వస్వమూ అనుకున్నాను. భగవంతుడు వాళ్లని బ్రతికి బట్టకట్టనిస్తే. నా ఆస్తి నాకంతేలో వస్తుందనుకొన్నాను. జాఫ్రాణీ విషయంలో మాత్రం చెంతపట్టుకొంది...,కలువలలాంటి కళ్లుంటేనూ. కుసుంభావంగు కళ్లుంటేనూ మాత్రం – ఈ తండ్రిలేని బీదపిల్లను ఎవరు పెళ్లి చేసుకొంటారా అని మనాదిపడేదాన్ని...

"శతాబ్దాల తరబడి మావాళ్లు ఈ ఊళ్లోనే, నేలదున్నుకొని జీవించేవాళ్లు ఒక ఏడుపంట పాడుండేది, ఒక ఏడు చెడేది. ఒకప్పుడు వానకురిసేది...ఒకప్పుడు ఎండగట్టేది... ఒక్కొక్కఏడాదీ అతివృష్టితో, వరదవచ్చి పంటకొట్టుకు పోయేది.

ఇంకోప్పుడు ధాన్యం మంచుకురిసి పాడయిపోయేది. ఒకనాడు మా పొలమే దున్నుకొనేవాళ్ళం, ఇంకోనాడు ఎవళ్ళవో పొలాలలో కూలిచేసుకొనేవాళ్ళం అదృష్టదేవ ఎగుడు దిగుడు నడకల కెవరడ్డగలం... ఈ మాటకూడా నిజమె, నాయనా, ఒక్కొక్కప్పుడు రాజోద్యోగులు కూడా, అతిభారంగా బాధించేవాళ్ళు... కాని ఏమయినా రాజులు రాజులేకదా... బీదవాళ్ళం బీదవాళ్ళమే అయిన. ఎవళ్ళ, మానాన వాళ్ళుఉండి, పెద్దలతో టీ పెద్దళ్ళవాళ్ళంతోటీ గౌరవంగా మసులుకొని, శాంతంగా ఉంటే; హాయిమాటకేంగాని, తృప్తిగా అన్నా బతకగలంకదా...కాని దీన్ని కలియుగమని ఊరికె అన్నారా... పాపాల యుగమాయెను. వింతవింత భీభత్సాలన్నీ రోజురోజు జరిగేయుగమిది.



"లక్సు టాయిలెట్ సబ్బు
ఆదర్శనీయమైనసౌందర్యమునిచ్చేసబ్బు"
అని ఊర్మిళాదేవి చెప్పుచున్నది

LTS. 143-111-40 TL LEVER BROTHERS (INDIA) LIMITED

టెలిగ్రాం: "GAIN" ఫ్యాక్టరీ: త్రిచ్చి.

తిరుచినాపల్లిలో క్రొత్త షరాపు అంగడి
మా
ఒరిజనల్ రంగూన్, బర్మా, స్టార్, డైమండ్లు
ఇతర రకముల డైమండ్లున్ను
నకల నగలకు నకిలీపూసలవి దొరకు చోటు

ఏ. కామాక్షిశెట్టి,
(వజ్రపు వ్యాపారము)
పెద్దబజారు వీధి, :: తిరుచినాపల్లి.
ధరల వివరములకు క్యాటలాగు ఇనాము.

సైబాల్ CIBOL

కురుపులు, దద్దుర్లు, గజ్జి, మొటిమలు వగైరాలకు శ్రేష్ఠమైన మందు.
డబ్బీఖరీదు 6 అణాలు. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు షాపులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
తయారుచేయువారు:
THE SOUTH INDIAN Mfg. CO.,
MADURA.

బహిష్టు ఎంతకాలము నుండి ఏకారణచేత నిలిచినను ఒకటి రెండు రోజులలో "చుంబకి-రేచని" "Chumbaki - Rechani" వల్ల చక్కబడును. ఒక వైద్యప్రవీణునిచే కనిపెట్టబడి గత 30 యేండ్లనుండి జయప్రదముగా గుణమిచ్చుచున్నది. గ్యారంటీ. కంట్రాక్టు గూడ తీసికొనబడును.
బిరీడు రు 2-12 ఇ పోస్టేజీవగైరా అ 12 ఇ.

సంతాన నిగ్రహం నిరపాయముగా అమోఘముగా పనిచేయు నిర్దోషకరము "దంపతి సఖ" 'Dampati - Sakha" నెలసరి బహిష్టు క్రమముగానే వుండును. శాశ్వతమునకు రు 4-4 తాత్కాలికమునకు రు 1-8 అ.

Kaviraj M. KAVYATIRTHA,
70, Cornwallis Street, Calcutta.
స్టాకిస్టులు:
మిల్టన్ అండ్ మిల్లర్,
157, బ్రాడ్వే, మద్రాసు.

CATARACT

Try Dagon's "EYE-CURE" (Regd a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, worlds wide reputed and tested. Success guaranteed Particulars free Price Re. 3/- postage A. 12 Kamala Works. (A. P.) Panchpota. Bengal



అన్ని అంగళ్లలో

సూక్ష్మమైన సువాసనగల వాన్ లైన్ బ్లూ నీల్ పోమడ్ వెంట్రుకలను భద్రపరచి, ఆరోగ్యముతో తళతళ మెరయునట్లు చేయును. ప్రతిదినము కొంచెమువాడుము.

బీటాకాఫిన్

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.
తలనొప్పి, వంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్ర లేకుండుట, కీళ్ళనొప్పులు, మలేరియా, త్రీంబహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.
పొట్లం 3 మాత్రలు 1 అణా.

బీటాలాక్సు

సుఖవిరేచనౌషధము
ఇది చాకొలెట్ భేదిమాత్రలు. సుఖవిరేచనము కలిగించి మలబద్ధమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.
పొట్లం 2 బిళ్లలు 1 అణా.
అన్నిచోట్ల దొరకును.

తయారుచేయువారు
BOMBAY TABLET MFG. Co.,
P. O. Box 2092, BOMBAY.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
వాడ్రుబీదిరోడ్, మదరాసు.
బ్రాంచీ ఆఫీసులు:
యెవ్వన్నేడ్. ట్రిప్లికేన్. సైదాపూరు. యెగ్మూరు. త్యాగరాయనగర్. మౌంటురోడ్డు. పరకువాకం. బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు వల్ఆఫీసులు కలవు.
బాకీచేసిన. చందా చేయబడిన

మూలధనము	రు.	68,71,800
చెల్లించినమూలధనము	..	48,90,215
రిజర్వుఫండు	..	55,00,000
30-6-46 తేదీకి డిపాజిట్లు		17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు హెడ్ ఆఫీసుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.
ఎస్. గోపాల అయ్యర్.
శెక్రటరి.
N.B. 101

తలవెంట్రుకలను పెంచును

రీటా కుదుళ్లకు బలము నిచ్చి, నిగనిగలాడు నిదుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగ పనిచేయును. వేనకువేలు వాడి గుణమును పొందియున్నారు. మీరు కూడ నేటినుండియె రీటా వాడుడు.

రీటా ప్రతిచోట దొరకును.
వెల సీసా 15 అణాలు.

RITA
HAIR TONIC

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను పుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు వక్క సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఏదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దిన వృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరికోసైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్ష ఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోవానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షచేయనగలరు. మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ. ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-69)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullunder City.

ఆస్ప్రో
ఉష్ణతా వ్యధ్వని!

జాగ్రతనంగా తయారుచేసిన పోలీసరకు కొనవద్దు 'ఆస్ప్రో' అనే పదము ప్రతి బిళ్ళ మీదా చూచి కొనవలెను.

'ఆస్ప్రో' నొప్పిని, జ్వరమును 10 నిమిషాల్లోనే లిపివేయును. అది హృదయము అన్నకోశములను హానికలగించదు.

'ఆస్ప్రో' కంట్రోల్ వెలలు:
1 అణా తె బిళ్ళల ఒక ప్యాకెట్టు
10 అణాలు చొప్పు బిళ్ళల ఒక ప్యాకెట్టు

డిస్ట్రిబ్యూటర్సు:- జే. ఎల్. మారివాలా & అండ్ కోన్సు (ఇండియా) లిమిటెడ్, 9/10- సెకండ్ లైను బీచ్, మదరాసు ఫో. నం. 1370 ఫోన్ 4460.

ఆస్ప్రో



మద్రాసు ప్రెసిడెన్సీకి వీరే మేజంటు:
మెసర్సు మినర్వా సూరు. 12. అంపర్ నవస్ట్రీట్. మద్రాసు.

కాశ్మీర్ కథ:

కుంకుమపూ - మొగ్గలు

2

చాలాసేపటికి ఇంద టాకనాడు. మాయింటాయన బ్రతికుండగానే నేను యింటి ముందర వట్టు దంచుకొంటూన్నాను. ఇంతలో మారెండోవాడు 'అమ్మా అమ్మా! కాశ్మీరసింహం వచ్చిందే, కాశ్మీరసింహం!" అంటూ కేకవేసుకొంటూ వచ్చాడు. ఈ లోయలోకి సింహాలూ, పెద్దపులులూ వచ్చాయన్నమాట అదే మొదటిసారి నే వినడం. మనుష్యులతినే జంతువన్తే జైల్దార్‌ని తుపాకి తెమ్మను అని నేను చెప్పేలోపలే వాడు మళ్ళీ పరుగెత్తాడు. ఇంకాస్త ఆగిచూద్దును కదా ఊళ్ళోజనం అంతా, ఆ బాలనోపాలం, వెట్టిగా అటువిరగబడి పోతూన్నారు. సింహాన్ని పట్టుకొన్నారేమో లేకపోతే అంతనిర్భయంగా, ఆడవాళ్లు పిల్లలుకూడా అటు పరుగులెత్తుతారా. నేనూ పోయి తమాషా చూద్దునా అనుకొన్నాను.

ఆచిత్రం నేను ఇప్పటికీ మరచిపోలేదు అదిగో ఊరికిదీపుగా ఆ వెట్ల వెనుకాతను ఒక బడిఉండి. ఇప్పుడక్కడ మధ్యమ తరగతి దాకా చెప్తారంటారు. కాని అప్పుడు ప్రైమరీస్కూలే...ఏదైతేనేంటి ఆస్కూలుకెళ్లి చూస్తునుగదా గుంపు గట్టి జనం...ముందువాళ్లుకూర్చునీ, వెనక వాళ్లు నిలబడీఉన్నారు. ముందు బల్ల మీద కూర్చుని...సింహంగాదు పెద్దపులీ కాదు... పొడుగాటి అందగాడు కూర్చుని, పెద్ద కంఠంతో ఏదో చెప్తున్నాడు. కాశ్మీర సింహం అంటే ఇదా అనుకొన్నాను. ఈ అల్లరిపిల్లలు నన్ను వృథాగా హడలగొట్టేశారు. సింహమూ కాదు. పెద్దపులీ కాదు. ఆఖరికి ఉద్యోగస్థుడైనా కాదు. ఉద్యోగస్థులంత మతకబట్టలు కట్టరు. ఆ కేక లెయ్యటంచూస్తే, తేయాకు అమ్మకానికి వచ్చాడేమో. ఓనిముసంలో, ఆపంగీ తంపాడే గొట్టం పెట్టి...నల్లటిదె...బైటపెడతాడు. అందరికీ ఊర్కే టోపాట్లాలిస్తాడు అని ఉబలాటపడి దగ్గరకి చేరుకొన్నాను. కాని కాశ్మీరభాష మాట్లాడటంచూస్తే బలే ఆశ్చర్యమేసింది. అతనమ్మేదే "చా" అయితే, భలే "గరం గరం" అపాయకరపు 'చా' అది. ఆ మొదటి మాటలు వినేటప్పటికే నాకు కంపరమెత్తి ఊరికేదో ముప్పురాబోతూందని భయమేసింది. అతను చెప్పేమాటలూ, చెప్పే పద్ధతీ కూడా చాలా భయంకరంగానే ఉన్నాయి. భూమికి కామందులు, రాజూ, రాజోద్యుగులు కౌరట, పొలందున్ను కొనేమేమేనట. మమ్మల్ని అణచేసి హింసిస్తున్నారటి. భూస్వాములూ, వడ్డీ వ్యాపారాలూ, మా దేహకష్టం వల్ల మేము ఓడ్చిన చెమట వెత్తురూ పీల్చేస్తున్నారట. మేమంతా "ఇంకల్లా పీలులేదని" ఎలిగెత్తి చెప్పాలట. మేమంతా ఏకమవాలట, స్వాంత్రంకోసం చెమ్చలాడాలట, మా పిల్లలను బళ్లల్లో కంపాలట. వాళ్లు చదువుకొని భావి కాశ్మీర నాయకులవాలట. ఇల్లా ఇంకా ఎన్ని ఎన్ని అపాయకర విషయాలు. అల్లా ఉదృతంగా చెప్పాడో నే చెప్పలేను. నా కెక్కడా ఆ ఘోరణికి అంతు కనబడలేదు.

జాఫ్రాణీ ఒకమూల ఒదిగి అతని నోటంబడిరాబోతున్న ప్రతిమాట తాగేస్తున్నట్టు ఆశ్చర్యంతో నోరు, కళ్లు, వెళ్ల బెట్టుకొని కూర్చుంది. రెక్కపట్టుకొని చరచరా ఇవతలకి లాక్కొచ్చాను. ఇల్లాంటి చోటికి రావద్దని వాళ్లనాన్న చేతిమెత్తగాతన్నించి బుద్ధిచెప్పుద్దామని చుట్టూచూద్దుగదా, ఊరి పెద్దలతోపాటు మా ముసిలోయనా, జనం ముందుగా నేలమీద కూర్చుని వింటున్నాడు. నాకు ఒళ్లు మండుకుపోయింది.

నీకు తెలియదూ, నాయినా, చెరువులో ఒక చిన్న బెడ్డవేశామంటే చెరువులో నీరంతా, పైనకదులుతుందే... అల్లా యీ కాశ్మీర సింహం, ప్రశాంతంగా ఉన్నమా ఊరినీళ్లన్నీ ఉడుకుతూన్నగుండెలా మార్చాడు. ఆ రోజునుంచే తృప్తీ, శాంతి, అనేవీ, మా మధ్యనుంచి ఎగిరిపోయాయిగదా! ప్రతివాళ్లకు ఏదో అసంతృప్తి, ఏదోబాధ, ఈ బ్రతుకే చేదైపోయి, మార్చాలని నిశ్చయం పుట్టింది. నేను ఎన్నోమాట్లు వాళ్లతో అనేదాన్ని. -అరే! మీ తాతలూ తండ్రులూ ఈరాజులక్రిందే, ఈ ఉద్యోగులక్రిందే బతకలేదా! వాళ్లుమాత్రం ఈ దురంతాలు, ఈ క్రాత్యాలూ నోరు మెదపకుండా అల్లానే అనుభవించారా, లేదా? మీరేమంతా వాళ్ల పాడిచేసి సెమిలియాకల కప్పుకొన్నారని, ఇవాళేదో ప్రపంచం తల్లక్రిందులు చేస్తామంటారా?...అంటే నామాటవినే వాడెవడు నాయనా! అందరూ అకాశ్మీర సింహంమాయలో పడిపోయారు.

నావానుడుతో విసుగెత్తుతోంది కాదు బాబూ...కుంకుమ మొగ్గలు ఎట్లాగాఉన్నవెందుకా అనేగా? అదే నాయనా చెప్తున్నాను వేరేమీకాదు. ఇదంతా చెప్తున్నానేమిటా అని ఆశ్చర్యపడు తున్నావా? కాని నిజంగా అవాళ ఆ కాశ్మీరసింహం ఆఘోరతిలో మాట్లాడకనేపోతే ఈ మొగ్గలు ఎల్లబడేవే కావు. ఎందుకనంటావా? అదేగాబాబూ చెప్తున్నాను. కాస్త ఓపిగ్గావిని మధ్యమధ్య నాకు అడ్డురాకుండాఉంటే.

మాఊరునుంచి ఆయనవెళ్ళి మూణ్ణాలుగు నెలలయ్యిందోలేదో రాజు, ఈ కాశ్మీర సింహాన్ని బైదుచేశాడని కబురుతెలిసింది. నేను అనుకొన్నాను...ఇదీమంచికే వచ్చింది. వాడుచెప్పిన ఆ భయంకర విషయాలన్నీ మావాళ్ళంతా మరిచిపోతారు. లోయ మళ్ళీ మునుపటిలాగే శాంతంగా ఉంటుంది అనుకొన్నారు. కానీ పొరబాటేబడ్డాను. బైదు అవటంతోటి, ఆయన కీర్తి మరీ పెరిగింది. ప్రతివాళ్ళ నోటా కాశ్మీర సింహం పేరే. బైదుచేసిన వాళ్ళమీద కారాలునూర్తూ జనం వాగటం మొదలుపెట్టారు. అందరికన్నా నా కొడుకులగొంతే పెద్దదయింది. "ఈ ప్రభుత్వానికి కాలం మూడింది" అంటూ భయంకరంగా అనేవాళ్ళు. మళ్ళీ కొన్నాళ్ళకు ఆయన్ని వదిలారని కబురు తెలిసింది. "ఇదీ మంచిదే" అని సంతోషించాను. ఇంకా బైదులోనే ఉంచితే ఈ పిల్లలు సర్కారును తిట్టూనే ఉండేవారు. జైల్దార్ గాని ఉద్యోగులెవరన్నాగాని వింటే తక్కరారువచ్చేది తప్పిండికదా అని సంతోషించాను.

కె. ఎ. అబ్బాస్

వాళ్ల నాన్న బ్రతికున్నన్నాళ్లు పిల్లలకు కొంత పట్టపగ్గాలుండేవి. కాని ఆయన పోయినప్పటి నుంచీ కుటుంబం చీలటం మొదలుపెట్టింది. మాభూమి మునుపే పోయిందని నీకు తెలుసుగదా! పెద్దవాడు గులాంనాటీ, ఇంకోళ్ళ పొలంలో కూలి చెయ్యనని, శ్రీనగర మో, గుల్మర్గావో వెళ్ళి వేపంగికి కాపురంవచ్చే సాహేబుల మూటలూ ఆవీ కూలిమోసుకొని బ్రతుకుతానన్నాడు. అల్లా రోజుకు 2, 3 రూపాయి సంపాదిస్తానన్నాడు. వద్దురా అని అనేకవిధాల మొఱపెట్టాను. నా మాట వింటేగా. వెళ్లేనాటికి ఊళ్ళో కుర్రాళ్లందరికన్నా బలంగా పెద్ద వాడు, మాంచికట్టుమస్తీగా ఉండేవాడు. ఆరునెల్ల తర్వాత మూడురోజు లాగేందుకు ఇంటికి వచ్చేటప్పటికి గుర్తుపట్టేటట్టేలేదు. జాఫ్రాణీకంటే కూడా పాలిపోయింది. కంటిరంగు. కళ్ళుగుంటలు కట్టి లోతుకు తీసుకుపోయాయి. నుదుటిమీద అడ్డంగా గాయం పడ్డట్టు, బరువుల మోసేందుకు కట్టినతాడుఅవవాలు తేలింది. రాత్రంతా దగ్గుతూ స్మారకం లేవట్టే ఉన్నాడు. జబ్బుగా వున్నావా అని అడిగాను. లేదమ్మా, నా విషయం ఏమీ కంగారుపడకు. మొన్న ఒక బాబు మూటతెస్తో వానలో తిడిశాను. కాస్త పడిశం పట్టిందేమో లే, అంతే... అన్నాడు. వాడు మళ్ళీ టాంగిమర్క వెళ్ళిపోతూంటే రెండోవాడు 'నూరూ' కూడా పట్టణంలో కూలిచేసుకుంటానని వెంటబోయాడు. "మాయిష్టం నాయనా, పెద్దవాళ్ళంటే భయభక్తులు లేకపోయాక ఇక్కడుండి ఎందుకూ "అన్నాను.

కొన్నాళ్ళకు జైల్దారు పట్టణంపోయి వచ్చి, "ఏవమ్మోయ్, గులాం నాబీ తల్లీ, జాగ్రత్త, నీ రెండోకొడుకు, నూరూ, షేక్ అబ్దుల్లా పార్టీతో చేరాడు. పగటిపూట, పడవనడిపి, రాత్రిళ్ళు, పడవవాళ్ళకీ అక్కడివాళ్ళకీ ఉపన్యాసాలిస్తున్నాడని" చెప్పాడు. ఏమిటీ కుర్రవెధవకు పొగరు. కప్పపిల్ల పడిశంపట్టిందన్నట్టు- అనుకొన్నాను. కాశ్మీరసింహం అంటే, ఒకప్పుడు పంతులు చేశాడాయెను. ఈ రైతుబిడ్డ, కీ నాయకత్వా లేమిటి?, అందుకనే అందరితోటి నాముందర రెప్పదూ వాడి పేరెత్తవద్దని చెప్పాను. ఆవేళటి నుంచి వాడు నాకుకొడుకూకాదు నేను వాడికి తల్లినీకాదు.....జాఫ్రాణీ?... జాఫ్రాణీ ఏమయిందంటావా? చూశావా బాబూ, ఎంతమందిమతిదాన్నో, దాని విషయమే మర్చిపోయాను. ఇంతకీఇంట్లో నేనూ, జాఫ్రాణీ, మీ చిన్నబ్బాయి ఘుపూరా తప్ప ఎవర్లూలేరు. జాఫ్రాణీకి అప్పుడే ఇరవై ఏళ్ళొచ్చాయి. ఇంకా పెళ్లికాలేదు. కాని చేతిలో చిల్లిగవ్వ లేకుండా ఎవర్లతోటి దాని పెళ్లి విషయం ఏమని ఎత్తుతాను? అసలే మాకు వచ్చే రాబడి సున్నా అయింది. దాని మీద సముద్రాలా వతల దేశాలలో యుద్ధం వచ్చిందని విన్నాము. ప్రతి చిన్న వస్తువు ధరా ఆకాశం ఎత్తున పెరిగిపోవటం మొదలు పెట్టింది. నేనూ జాఫ్రాణి ఇద్దరం పనిచేస్తే, ఎల్లాగో బ్రతుకు నిలుపుకొనేందుకు వీలయేది. వాళ్ల మళ్ల పొలాల్లో కూలిచేసీ, చితుకు లేరికెచ్చి అమ్ముకొనీ, చెరువు కాడినుంచి నీళ్లు మోసీ, రాటాలమీద ఉన్నిదారం వడికీ, ఇన్నిచేస్తే: బ్రతకటానికి బొటాబొటిగా సరిపడేది...చిన్న ఘుపూరాకి పదివీళ్లు వచ్చాయి. వాడినీ పనిలో పెడదామనుకొన్నాను. కాని జాఫ్రాణీ వినలేదంటే వినలేదు. ఘుపూరాని బడికి పంపిస్తానని పట్టుపట్టింది. "నీకేం పిచ్చెత్తిందా" అని అడిగాను. మొండిపట్టుపట్టి మర్నాడు నాతోకూడా చెప్పకుండా వాడినిబడిలోచేర్చింది. ఏంచేస్తాను? అంత పెద్దపిల్లను కొట్టటానికైనా ఎల్లా! అదే కాకుండా దాని కెన్నాళ్లకూ పెళ్లిచెయ్యలేకపోయానని, నాకే సిగ్గుగా ఉండేది. అందుకని నోరెత్తక ఊర్కొన్నాను. కాని నాకేమో ముప్పురాబోతోందనే దిగులుతోంచింది. "కశవంశంలో ఇవాళేమొదటిసారి బిడ్డ బడికిపోయాడు. ఏం పాపం చుట్టుకోబోతోందో అని అనుకొన్నాను.

కాని జాఫ్రాణీకి వాడి చదువే వ్యసనమై పట్టుకొంది. రాత్రిం బవళ్లు వాడిని వదిలేదికాదు. బడినుంచి వచ్చాకకూడా ఒక్క నిముషం తీరిక చేసుకోనిచ్చేది కాదు. ఇంటికిచ్చిన పాఠాలన్నీ వాడు పూర్తిచేయాలి. అక్షరాలు మళ్లీ మళ్లీ దిద్ది, దస్తూరీ బాగుచేసుకోవాలి. రెక్క రాకపోతే వెంటనే పంతులు దగ్గిరకుపోయి చదువుకోవాలి. ఇది చెయ్యాలి, అదిచెయ్యాలి అని వాడిని చంపేసేది. పుస్తకాలన్నీ నీళ్ళల్లో నూరి కషాయంచేసి ఒక్క గుటకలో ఘుపూరా మింగేందుకు పీలుంటే, ఆపనికూడా వాడిచేత చేయించాలనే జాఫ్రాణీకుండేది. (సశేషము)

శాస్త్రపరిశోధనలు

ఇటీవల జరుపబడ్డ పరమాణు శాస్త్రపరిశోధనలవలన, సామాన్యపుమూలద్రవ్యాలను (ఎలిమెంట్స్)కూడా, (రేడియో-ఏక్టివ్,) తేజఃప్రసారకములుగా చేయవచ్చునని గనిపెట్టబడినది.

సామాన్య మూలద్రవ్యాలను రేడియో ఆక్టివ్‌గామార్చి, మన దేహంలో వ్యాధిచిహ్నాలను కనిపెట్టేందుకు యత్నరేమొదలైనవాటి బదులుగా వాడేందుకు వీలుందని లార్డుమోరన్ "ప్రాక్టిషనర్" అన్న వైద్యపత్రికలో వ్రాశాడు.

"మన దేహంగాలైన, ఎముకలు, మెదడు, కార్జము, ఇత్యాదులలో, భాస్వరముందన్న విషయము, పరమాణుభంజనము జరగనినాటినుండీకూడా మనకు తెలుసును. కాని దానిక్రింద కనిపెట్టలేకపోయాము. ఇప్పుడు రేడియో ఆక్టివ్‌గా ఒనర్చబడిన భాస్వరము ఆయా ప్రదేశాలలోని జాడ్యచిహ్నాలను విశదంగా బైటపెట్టటానికి వీలుంది. వారానికొకసారి, ఒక కప్పు రేడియో ఆక్టివ్ భాస్వరాన్ని రోగికిస్తే, యక్స్‌రేస్ అవసరంలేకుండానే, ప్లీహాది ముఖ్యాంగాలలోని రోగనివారణ తుపయోగిస్తుంది."

దేహంలో చేరాక ఈ మూలద్రవ్యాలు ప్రసరించే రేడియేషనలు ప్రత్యేకయంత్ర సహాయంలేకనే కనిపెట్టవచ్చును. రాచపుండు మొదలైన భయంకరవ్రణాలను ఆదిలోనే కనిపెట్టి నిర్మూలించటానికి ఈ విధానము బాగా ఉపయోగించవచ్చును.

వృద్ధాప్యమూ ఒకజబ్బే.

వృద్ధాప్యశాస్త్రంలో (Gerontics) ప్రముఖుడైనహారీ బెంజమిన్, వృద్ధాప్యానికి వయస్సుతో సంబంధంలేదనీ, వృద్ధాప్యం కూడా ఒకజబ్బేననీ చాలామటుకు నివారించవచ్చుననీ అంటున్నాడు.

వృద్ధాప్యంకూడా తక్కిన జబ్బులాగే రాకుండా కాపాడుకోవచ్చుననీ, వచ్చినా పెద్దపాటు రాకుండా తప్పించుకొనేందుకు తగిన జాగ్రత్తల నవలంబించవచ్చుననే ఈయనంటున్నాడు. ఈయన చెప్పే, జెరెనోథెరపీ (కాయకల్ప)వల్ల ఆయుష్యం పెంచుకోటమే కాకుండా వయస్సును పదిలంగా చేసుకోవచ్చునని ఈయన అంటున్నాడు.

చాలామంది 60, 65 ఏళ్ళకు కూడా నవయౌవనులాగే ఉంటారు. వాళ్ళని రిటైర్ అవమంటం అన్యాయం మరికొందరు 50 కి లోపలే ముసలివాళ్లయిపోతారు. ఈ రెండు తరగతులవారికీ కూడా (కాయకల్ప చికిత్స) జెరోంటోథెరపీ బాగా పనిచేస్తుంది. వాళ్ల ఉత్సాహాన్ని నుమడింపచేస్తుంది.

"హార్మోన్‌లు, వైటమిన్లు తక్కువైపోవటంవల్లనే ముసలితనం వస్తుంది. వీట్లని సరిగా పోషించుకొంటూవస్తే చాలావరకు నెగ్గుకురావచ్చును."

Tel: address "ORANAMENTAL" Factory : TRICHY

ORIGINAL STAR DIAMONDS

TRADE MARK

ఒరిజినల్ స్టార్ వజ్రములు

ప్రతి షరాబు వ్యాపార్లువద్దను దొరకును.
ఒకసారి కొని చూడగోరుచున్నాము.

GOLDEN STAR DIAMOND COMPANY.
గోల్డన్ స్టార్ డైమండ్ కంపెనీ,
పెద్దబజార్ - తిరుచ్చినాపల్లి.

Partners :—ఎం. కే. రామలింగంశెట్టి, పి. వెంకటేశంశెట్టి, పి. ఎన్. ఎస్. రత్నంశెట్టి.

మీకు కావలసినవాటికి

ఏషియాటిక్ ట్రేడింగు కంపెనీ,

3, మాంగోలేన్ కలకత్తా వ్రాయుడు.

ఫోను నెం. CAL 2857

తయారుచేయువారు:

టార్పాలిన్సు, టెంట్లు, చేతిసంచులు, డిస్పాచ్ బ్యాగులు, సామాను సంచులు, వాన కోట్లు, టోపీలు, హుడ్సు, బడిసంచులు, అన్నిరకాల వేషవికాలపు దుస్తులూ — చలికాలపు దుస్తులు.

చేనేత గుడ్డల డీలర్లు:

పరుపు గలీబులు, దుప్పట్లు, తెరగుడ్డలు, కుషన్ కవర్లు - వగైరా.

మాన్యు ఫాక్చరర్సు:

గడియలూ, మరసీలలూ, యినుప కొక్కాలూ, నాగవాసాలూ, గొళ్లెములూ, ఇత్తడి పిన్నులూ, కౌలింగ్ బెల్సు, స్ప్రింగ్ గడియలూ, స్వింగ్‌డోర్ హాండిల్సూ, ఎలెక్ట్రిక్ ల్యాంపు హోల్డర్లు, డ్రాయరు, అల్మారా తాళాలు వగైరా.



స్నేహం కొరకు ఉపాయము

వివాహసమయం కేళ పెద్దసమావేశం జరుగుతుంది. అటువంటి సందర్భాలలో చాలాసేపు మాట్లాడడం ఎవరికయినా విసుగు కలిగిస్తుంది. మీకు పరిచయంవున్న వారు దట్టపు మాయమై పోతూవుంటారు. అకస్మాత్తుగా మీరు కొత్త వారి మధ్య వుండిపోతారు. అటువంటప్పుడు మీ దగ్గర వున్న పెద్దమనిషి సిగరెట్టు పెట్టిస్తాడు. దాని పేరు మీ ప్రియమైన బ్రాండియా నం. 10 సిగరెట్లు వుంటాయి. ఆ పెద్దమనిషి మీ కొక సిగరెట్టును యిచ్చి కాల్చమంటాడు. ఆమధుకణంనుంచి అయిన మీకు చుంచయిస్థుడై పోతాడు. ఆతి తరువుగా జనులలో మీరు తాతాళాలీ ప్రారంభిస్తారు.



నంబర్ టెన్
వర్జీనియా
ఉత్తమమైన సిగరెట్
జేమ్స్ కాలబ్టన్ లిమిటెడ్ లండన్.

MTR 130 TO

'కాలినాస్' వాడండి. మీకే త్వరలో నమ్మకం కలుగుతుంది.

అది చక్కగా శుభ్రపరుస్తుంది. మీ పళ్ల సౌందర్యాన్ని చెడగొట్టే ఆ మామూలు మచ్చలను కాలినాస్ ఎంత త్వరగా శుభ్ర పరచగలదో గమనించండి.

నోటికి ఇంపుగా వుంటుంది. మిక్కుటంగా వచ్చే కాలినాస్ సువాసన నోటికి ఎంత వుత్సాహకరంగా వుంటుందో చూడండి. మీ నోటిని ఎంత ఆరోగ్యంగానూ, శుభ్రంగానూ వుంచుతుందో తెలుసుకోండి.

వాడటానికి చౌక. ప్రతిసారీ అరంగుళం మాత్రమే వుపయోగించటం వలన మీ కెంత లాభకరమో ఆలోచించండి.



కాలినాస్ వాడండి 80 దేశాల అభిమానాన్ని చూరగొన్నది

K. 309
Telugu

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

303, తంబు చెట్టి వీధి,
జి. టి. మద్రాసు.

Tel:—"Beloved."

హెడ్డాఫీసు:—249, నాగ్ దేవిస్ట్రీట్,
బొంబాయి. 3.

ఫోన్: 21665. "Tel: Sampathco"

రైస్ హుల్లర్లు, పిండిమరలు, రోటరీ నూనెమరలు, ఫిల్టర్ ప్రెస్ మరియు వీటి కన్నిటికి విడిభాగములు అమ్మి వ్యాపారస్థులు. మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు, పగ్గములు, మరియు శ్రేష్టమైన ముడి బరన్ స్లేట్ పుల్లీలు, షాఫ్టుక్లింగులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషినరీ భాగాలుకూడ సరఫరా చేయుదును.

నెరసిన వెంట్రుకలు

రంగులను వాడవద్దు. మా ఆయుర్వేద, 'కేశకల్ప' వాసనమానేసు వాడినచో నెరసిన వెంట్రుకలు నల్లబడి 60 యేండ్లవరకు ఆరోగ్యంగానే వుండును. కంటిదృష్టి బాగుపడును. తల నొప్పిమానును. తొద్దిగా తలనెరిస్తే రు. 2/8 ల బుడ్డికొనండి. ఇంకాకొంచెం నెరిస్తే రు. 3/8 బుడ్డికొనండి. తలంతా నెరిస్తే రు. 5/-ల బుడ్డి కొనండి. ఈ నూనె గుణమివ్వకపోతే ఖరీదుకు రెండింతలు వాపసుచేస్తాం.

తెల్లకుష్ఠు, కుసుమవ్యాధి

ఈ మందు కొన్నాళ్లు వాడితే తెల్లకుష్ఠు, కుసుమవ్యాధులు వెంటనే కుదురును. ఖరీదు రు. 2/8 లు. 15 రోజుల చొప్పాడు.

KESH KALPA BHAWAN,
P. O. Parwalpur, (25) Patna.

యథార్థము

అను పత్రికలు. ప్రతీ పురుషుడును సేవింపదగినది. రు 0-1-6 పోస్టేజి పంపినచో వివరములు తెలుపబడును. ఆర్యన్ సైన్సు అకాడమి 2/164 చైనాబజారు, మద్రాసు (A. P.)

కాశ్మీర్ కథ:

కుంకుమపూ - మొగ్గలు

3

ఇంట్లో పళ్లచెట్టుంటే ఇంటిమీద రాళ్లు పడతాయని ఎరుగుదువుగదా నాయనా...జాఫ్రాణీకి ఇరవై ఇరవై ఒకటో ఏడువచ్చి ఏపుగా ఎదిగిఉంది. చూపులకు అప్సరసా, దేవకన్యా కాకపోయినా, అధమం, మెల్లకన్నూ, గుంటలమొహం, ఇతర వికృతాలతో చూడటానికి అసహ్యంగా ఉండే పిల్లకాదు కదా...అది కాక ఇప్పటిపిల్లాళ్ల తీర్లు ఎరుగుదువుగా...పట్టణాలకుపోయి బయాస్కోపులు చట్టుబండలు చూసి ఎంతెంతపాడు బుద్ధులు నేర్చుకొంటారో?... ఒక నాడు జాఫ్రాణీ పాయిఖానాలో కిఎండు చితుకులు ఏరుకురావటానికి బైటికెక్కడికో పోయిందనుకొన్నాను...ఇంతలోకే ఉత్తచేతులతో వెక్కి వెక్కి ఏడుస్తూ వచ్చింది. సంగతేమిటి అని నేనడిగితే చెప్పదు ఊర్కే ఏడుస్తుంది. "అరె! పాపిష్టిదానా మాట్లాడవేమిటి?...ఎవళ్లన్నా తిట్టారా కొట్టారా, ఎక్కడన్నాపడి దెబ్బతగుల్చుకొన్నావా! ఓయి దేవుడా! చెప్పవే! ఏంజరిగిందో చెప్పవే" అంటూ గదమాయించాను. కాని జాఫ్రాణీఇచ్చిన జవాబుతో పూర్తిగా కొయ్యబారి నట్టయిపోయాను. ఏతల్లీ కూతురు దగ్గిరనుంచి అమాటలు వినిఉండదు. "అమ్మా! నాకు పెళ్లిచేసెయ్యమని" మళ్లీ ఏడుపు సాగించింది. ఏంజరిగిందో చెప్పమని పదిమార్లన్నా అడిగుంటాను. ఆఖ్యదు తడుముకుంటూ చెప్పింది. జాఫ్రాణీ చితుకు లేరుకుంటూండట. పట్టణంనుంచి సెలవులకింటికొచ్చిన జైల్దారు కొడుకు ఎక్కడినుంచి వచ్చాడో అక్కడికొచ్చి, జాఫ్రాణీతో సానా వాగుడూ మొదలుపెట్టి దాన్ని అల్లరిచెయ్యటం మొదలుపెట్టాడట. జాఫ్రాణీ చివాట్లుపెట్టేటప్పటికి దాని చెయ్యి గట్టిగాపట్టుకొని, పాపపుచూపులు చూస్తూ అడవిలోకి లాగటం మొదలుపెట్టాడట. ఎల్లాగో అతికష్టంమీద వాడి పట్టు తప్పించుకొని ఊళ్ళోకి పరుగెత్తి వచ్చింది. కాని ఆరంకు భయంతో పుట్టిన భయంతో. ఇంకా గుండెలు దడదడా కొట్టుకొంటూ వేసవి గాలుపుకు కదిలిపోతూన్న ఆకులా, వణికిపోతూంది. వణకుతూ, ఏడుస్తూ, ఎక్కిళ్ళు కాస్త ఆగినప్పుడల్లా అదేమాట "అమ్మా నాకు పెళ్ళి చేసేయి, లేకపోతే ఎప్పుడో ఒకనాడు నా మనం మట్టిలో కలిసిపోతుందంటూ కళ్లనీళ్లు జలజల కారుస్తూ ఏడుస్తూ కూర్చుంది."

అయితే, నువ్వు చెప్పనాయినా, బీద ఆడదాన్ని ఆపరిస్థితుల్లో ఏం చెయ్యగలను చెప్పు? చేతిలో డబ్బులేకుండా కూతురు పెళ్లి ఎల్లా తలపెట్టను? అక్కడికి ఏ బీదవాడైనా ధర్మాత్ముడు నా జాఫ్రాణిని పెళ్లి చేసుకొంటాడేమోనని చుట్టుపట్ల వెదికాను. అల్లా ఎవడన్నా దొరికినా పెళ్ళిచెయ్యాలంటే 50, 60 రూ కావాలాయెను. కుదువబెట్టేందుకైనా, అమ్మేందుకైనా ఇంట్లో ఒక వెండి నగన్నాలేదు కదా....

ఈవిషయమే మధనపడుతూ కూర్చుండగా, మొగంమీద ఆకూలిగీత ఆనవాలు కనబడుతూ ఒక కొత్త మనిషిరచ్చాడు. చూపులను బట్టి ఈడు ఎంత ఉంటుందో తెలిసేటట్టులేదు. 40 ఏళ్లుండవచ్చు. 60 ఏళ్లూ ఉండవచ్చు. నా చేతిలో గుడ్డపేలికలమూట ఒకటిపెట్టి, 'సులాంనాబే నీకిదిపంపాడ'ని చెప్పిన సుగుతూన్నట్టుగా "నేను అతని స్నేహితుణ్ని, మహ్మద్దూను" అన్నాడు.

గుడ్డమూట విప్పిచూస్తే అందులో డబ్బు ఉంది. కొన్ని నోట్లూ కొంతచిల్లర ఉన్నాయి. అరవైరూపాయిలూ, పైన ఏడూ, పైనపది అణాలూ లెక్కపెట్టాను. "సులాంనాబే, మీకిది ఇచ్చి జాఫ్రాణీ పెళ్లిఖర్చులకు వాడవలసిందని చెప్పమన్నాడు" ఇల్లువదిలిపారిపోయిన కుర్రాడికి తల్లీ చెల్లెలూ జ్ఞాపకం ఉన్నారుకదా అని భగవంతుడికి దణ్ణం పెట్టుకొన్నాను కాని మహ్మద్దూ మొగంలో ఏవో వింత విషయం కనబడి "సులాంనాబె ఎల్లా ఉన్నాడు? వాడెందుపరా లేదూ" అని అడిగాను. మహ్మద్దూమాట గొంతుకలో బిరుసుపోయినట్టయి, నెమ్మదిగా "మా జీ! సులాంనాబె ఇక లేడు. దస్తగీర్ సెత్తురు కక్కుకొనేవాడు" అంటూ మరి మాట్లాడలేదు.

కొడుకు చావువిన్న తల్లి కెల్లా ఉంటుందో ఏమానవును గ్రహించలేదు. నాయనా...ఏళ్లతరబడి నేసి సెత్తురోడుతోంటే బైటికి లాగేసినట్టుంటుంది. చూడూ, తొమ్మిదినెలలు గర్భంలోమోసి, రెండేళ్లు, రొమ్మున పోషించి, తనరక్తంతో తనమాంసంతో, తన ఎముకలతో బిడ్డను నిర్మించుకొంటుంది. తనపాలతో పెంచుతుంది. పెరిగి పెద్దవాడై సులాంనాబేలాగా ఛాతీవిరుచుకొని బైలుదేరపోయి మాద్దునకదా! పెళ్లివారూకాదు ఏమీకాదు పిల్లలంతా తెల్లజాగలి బొమ్మ ఉన్న ఎట్టజం డాలు పుచ్చుకొని "షేక్-ఇ-కాశ్మీర్! జిందాబాద్! దోగ్రారాజు, ముర్దాబాద్-కాశ్మీరసింహం వర్ధిల్లాలి, దోగ్రారాజా నశించాలి." అంటూ కేకలువేస్తూ పెద్దగలభాచేస్తున్నారు. మా ఘపురా ఒక సీయసున్నం పుచ్చుకొని ఇటికలెక్కి గోడమీద "క్విట్ కాశ్మీర్" అని చదువుతూ వ్రాస్తున్నాడు. జాఫ్రాణీ గుమ్మంలో నిల్చుని విజయవీరుని చూస్తూన్నట్టుగా సంతోషం మొగంలో ఉబ్బిపోతూ వాడివంక చూస్తూంది.

నే నింట్లోకి వచ్చానో లేదో ఇంతలో బైటపిల్లల ఏడ్పులూ పెడబొబ్బలూ వినబడ్డాయి బైటికివచ్చి చూసి రాతిబొమ్మనయి నిలబడిపోయాను. ఒకఖాకీ మోటారులారీ నిలబడిఉంది. అందులోంచి సోల్జర్లు ఉరుకుతూ పిల్లలను లాఠీలతో చావబాదుతున్నారు. గపూరా ఇంకాక రాస్తున్న గోడకేసి పరుగెత్తాను, కాని గపూరా అక్కడలేడు. నేలమీద సెత్తురు చారికలు మాత్రమున్నాయి. చారికవెంటే చూశాను. గపూరా తలపగిలి సెత్తురుకారుతూ, ఒళ్ళు తెలియక నేలమీద పడిఉన్నాడు. కుడిచేతిలో ఆ సీయసున్నం అల్లాగే వేళ్ళల్లో బిగుసుకొనిఉంది.

నా బిడ్డను లోపలికి తీసుకొచ్చాను. వాళ్ళ అక్కడిఇల్లో ప్రాణంవిడిచాడు. ఆ అపస్మారకస్థితిలో కూడా "క్విట్ కాశ్మీర్" అని ఇందాక వ్రాస్తున్న ఒక్కొక్క అక్షరమే గొణుగుకున్నాడు చివరి అక్షరందగ్గిరకు వచ్చేటప్పటికి తెరిచిన నోటంబడి శబ్దంరాక రక్తం సన్నధారగా కారింది. ఆ వెలలో మళ్ళీ రెండోమాటు నేను చచ్చిపోయాను. కాని చచ్చానా!

ఆ తర్వాత ఏం జరిగిందా?...ఏదో ఒక దుస్వప్నంలాగా. ఘాయగా జ్ఞాపకంఉంది. అందు జరుగుతూన్న విషయాలకు దేనికీ సంబంధంలేకుండా, ఒక్కటిమాత్రం జ్ఞాపకం ఉంటుంది. ఒకటిని మించిన ఆపద మరొకటి గుంపుగా ఒకదానిమీదొకటివచ్చి పడేటప్పటికి, భయంకరమైన పర్వతంగా తయారవుతాయి, ఒకనాడుకలవల్లా ఉండే జాఫ్రాణీ కళ్లు, చింత నిప్పులలా వెలిగిపోతున్నాయి. కంటనీటిచుక్కలేదు. ఉంటే ఆకంటి మంటలారిపోయేవేమో! ఊళ్ళో ఆడవాళ్లు మగవాళ్లు సమూహంగా నిశ్శబ్దంగా నడుస్తున్నారు. అందరికన్నా ముందు జాఫ్రాణి నడుస్తూంది. ఇంకా పెళ్లిబట్టలే కట్టుకొనుంది. కళ్లల్లో ఆనవాళ్లల్లాగే వెలుగుతున్నాయి. ఆ గుంపు అంతా దున్నిన పొలాల్లోనుంచి రోడ్డుమీద సోల్జర్లు స్నలారీ కేసి నడుస్తున్నారు. ఆకారు ఇప్పుడునీ నలంకారున్నచోటే ఉంది.

నల్లటినిద్దెరూపాలతో, కాకిదుస్తులు తొడుగుకొని, బుట్టమీసాల సిపాయీలు తుపాకులు బారుచేసి, ఆగంపుదంకా, ఆడవాళ్లవంకా ముఖ్యంగా జాఫ్రాణీవంకా చూస్తున్నారు.

"జాఫ్రాణీ కళ్లల్లో ఉన్నమంట, ఆమె కేసి గురిచేసిన గుడ్డికుపాకుల చల్లబడ్డ కళ్లల్లో మంటకన్నా భయంకరంగా ఉంది అందుకనే నిర్భయంగా, సూటిగా ముందుకు చూస్తూ అల్లాగే ముందుకునడిచింది.

ఒకగుండు.. పది, పన్నెండు.. పదిహేనుసార్లు పేలాయి. అంతా ఇటూఅటూ పారిపోయారు. ఈపొలంలోకే, గుండెల మీద చెయ్యిపెట్టుకొని జాఫ్రాణీ ఈ మెత్తనిమట్టిలో పడిపోయింది. తల్లి ఒడిలో వాల్తూన్న బిడ్డలాగా... జాఫ్రాణీదగ్గిరకు పరుగెత్తాను. నేను జేరేలోపలే ఆమె చంటినుంచి సెత్తురుకారి, ఎండిఉన్న నేల దాహంతో ఆ సెత్తురు తాగుతూంది. పాలు కారవలసిన చన్నుసెత్తురు కారుస్తూంది. సెత్తురే నేలకు ఎటువైంది నా ఒళ్ళో నా కూతురు చనిపోతోంది. కాని ప్రాణం వదిలేదాకా పెదవులమీద ఆ చిరునవ్వు తాండవిస్తూనే ఉంది. ఎందుకు చూసిందో నాకు తెలియదు. నా పంకచూసి, "అమ్మా ఇదే నమ్మా నా పెళ్ళిరోజు" అని సన్నగా ప్రాణం వదిలింది...ఔను ఇక్కడే ఈ పొలంలోనే...మాడుకుసుంభా పుష్పాలు ఎట్టకలువలకన్నా ఎట్టగా కనుబడుతున్నాయే ఇక్కడే

• ఇదినాయనా నాకథ... ఏదీ ఎటుపోయావు...అయితేనేకథ సాంతంగా వినకుండానే వెళ్ళిపోయావా... నే చెప్పలే. నీకారు బాగుపడగానే వెళ్తావని,కథ మధ్యలో ఉంటుందనీ...కాళ్లు యెప్పుడూ ఈ రోడ్డును పోతోనే ఉంటాయి ఒకటికాదు, రెండుకాదు, పదికాదు, వందా... ఆగినా ఇంతే, ఒక నిముషం ఆగి, దుమ్ము గొట్టుకొంటూ పోతాయి. కాని ఈ కుసుంభా పంట, ఈ పుష్పాలు నెత్తురు చుక్కలలా రాలి ఎండి, ఏరుకుపోయి, నేల నాలుగు చెరగులకు పంపిస్తారు. అక్కడా నీలాగే. ఇవి యెట్టగా ఉన్నాయేం అని అడుగుతారు. వాళ్లకి వ్యక్తుల చెపుతారు యెవళ్లకీ తెలియదుకదా నాకు తప్ప.....

(సమాప్తము)

[కె. ఎ. అబ్బాస్]

18 CT. ROLLED GOLD
GUARANTEED FOR 10 YEARS
NK BRAND

బజారులో దొరికే అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోనూ ఉత్తమమైనవి. అన్నిరకాల అభిరుచులకు తగిన డిజైనులు.

ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను.

పరతులకు, సచిత్రమైన ఉచిత కేటలాగుకు యీక్రిందివారికి వ్రాయుడు:

N. KRISHNAPPAIA & Co.,
Kadri Road, MANGALORE. (S. I.)

ఆరోగ్యమందిరము

గవర్నరుపేట, బెజవాడ.

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని వసతిగలదు. శ్రీ భీష్మగ్రత్న డా. ఆచంట లక్ష్మీపతిగారు ఈనెల 25 తేది శుక్రవారము మొదలు 31 గురువారము వరకు బెజవాడలోనుండి రోగులకును సలహా ఇచ్చెదరు.

సర్వాధికారి.

సర్కసుమైదానం, గవర్నరుపేట, బెజవాడ.

అంధ్ర వస్త్ర వ్యాపారస్థులకు మా విజ్ఞప్తి

ఈరోడ్ స్వదేశీ వస్త్రాలు, తిరుపూర్ శుద్ధ ఖద్దరు వస్త్రాలు, సేలం జరీ అంచు పంచెలు, దుప్పటాలు, ప్రశస్తమైన కోయంబుత్తూరు చీరలు, మధురాంతువాళ్లు, జరీ ఉత్తరీయాలు, రాజపాళయం వస్త్రములు మొదలైన అనేకరకాల వస్త్రాలు కంట్రోల్ ధరలకు అమ్మబడును. బైటిఊరి ఆర్డర్ల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి, చిల్లర వ్యాపారస్థులకు సంపబడును.

ఎస్. కరుప్పణ ముదలియార్

53, గిడ్డంగి వీధి - - జి. టి. మదరాసు.





కాప్రిద్వీపమున 'బ్లూ గ్రోటో' గుహ

నేపిల్సు అఖాతములోని, కాప్రిద్వీపమున 'బ్లూ గ్రోటో' గుహావర్ణ వినీలదీప్తి రమ్యమై స్ఫటిక స్వచ్ఛమైన సలిల రాశిగుండా ప్రసరించు సూర్యరశ్మి ఆహ్లాదకరమై, ప్రపంచకమున కంతకు నేత్రపర్వమైన దృశ్యమును సృజింపుచున్నది.

గుహాంగణమందలి సూర్యరశ్మిస్వచ్ఛత, లోపలి నీళ్ల నిర్మలిన్నత, కలసి గ్రోటో గుహను ఇంద్రనీల, వైడూర్యాది బహురత్న కాంతిశోభిత మొనర్చుచున్నవి. ఆ గుహయందలి స్వాదుత్తులు తన్మూలకముగా మిక్కిలి నీలమైన అద్దముకుండా చూడబడుచున్న వానివలె కనుబడును.

సిగరెట్లలో విల్సు బర్కెలీ ఉత్తమ శ్రేణి! చెందినవై, శీతలమూ, సంతృప్తికారకములూనై యున్నవి. అవి నానాటికి విశేషజనప్రీతి పొందుచున్నవి

మిగిలిన వాటికన్నా శ్రేష్ఠమైన సిగరెట్లు అని జనులచే నమ్మించుకొనుచున్నవి

WILLS'S
Berkeley
CIGARETTES
W. D. & H. O. WILLS. BRISTOL & LONDON.

యునిటెడ్ బ్యాంకు

3 సంవత్సరముల క్యాష్ సర్టిఫికెట్లలో

ధనమును పెట్టుబడిపెట్టుడు.

- జారీచేయు ఖరీదు రు 100/- లకు రు 92/8
- వడ్డీ 2.7% సాధారణ వడ్డీ
- రూల్సులో తెలిపిన రేట్లు ప్రకారము వడ్డీతో. 10 రోజుల నోటీసుమీద పూర్తి మొత్తము తిరిగి చెల్లింపబడును.

పూర్తి వివరములకు:—

ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

2, రాయల్ ఎక్స్ఛేంజి ప్లేస్, కలకత్తా లేదా బ్రాంచీలలో దేనికైనను

310-11, లింగచెట్టివీధి, మదరాసు :
కే. ఆర్. కే. అయ్యంగార్, మేనేజరు.

సౌకార్ పేట (సబ్ ఆఫీసు)
ఆర్. వేణుగోపాల్, మేనేజరు.